క్లుప్తంగా

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.సోంబాబు అన్నారు. బుధవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండంలోని అన్ని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పీఆర్‌సీ కమిటీ వేసి 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్లను, విద్యా వలంటీర్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మల్లెపాక రవీందర్, ప్రధాన కార్యదర్శి వేము రవీందర్‌రెడ్డి, వెలుగు రమేష్, ఉపాధ్యాయులు అంతటి శ్రీనివాస్, గుండగాని రమేష్, గుండ్ల ఆంజనేయులు, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమణ పత్రాలు అందజేత

ఆత్మకూర్ (ఎస్) : పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ చేపట్టిన చర్చలు సఫలం కావడంతో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్‌కు పంచాయతీ కార్మికులు సమ్మె విరమణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు తన్నీరు వెంకన్న, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి

నూతనకల్ : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్యాపేట వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎడమ చేతితో రాసే 20మంది విద్యార్థులకు కావాల్సిన మెటీరియల్‌ను అందించినట్లు తెలిపారు. అలాగే పదో తరగతి విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకటగురుమూర్తి, జోనల్ చైర్మన్ మీలా వాసుదేవ్, గుమ్మడవెల్లి శ్రీకాంత్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రగతి పనులపై సమీక్ష



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ సురేష్

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని గ్రామాల్లో చేపట్టిన ప్రగతి పనులపై జెడ్పీ సీఈఓ సురేష్ బుధవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో వెయ్యికి పైగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మండడి మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ఏపీఓ రవి పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం

అర్వపల్లి : యువజన కాంగ్రెస్ 63వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అర్వపల్లిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్ జెండాను మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, జోహార్, బైరబోయిన మహారాజు, దాసరి సోమయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడి కుటుంబానికి ఆర్థికసాయం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన ప్రజా నాట్యమండలి సీనియర్ కళాకారుడు పగిడిమర్రి రాజు ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. దీంతో చేయూత కళావేదిక యువశక్తి కళాబృందం ఆధ్వర్యంలో బుధవారం రాజు కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మాదంశెట్టి వీరన్న, జోగునూరి సుందర్‌రావు, కరుణ, మర్యాద సైదులు, యువశక్తి చైర్మన్ దారం మల్లేష్‌యాదవ్, నందిపాటి సైదులు, ఈదురు వీరపాపయ్య తదితరులు పాల్గొన్నారు.

చెత్తసేకరణ 'రిక్షాలకు తుప్పు'

- గ్రామ పంచాయతీల్లో మూలనపడిన చెత్త సేకరణ రిక్షాలు, ట్రై సైకిళ్లు
- నిరుపయోగంగా మారి తుప్పుపడుతున్నా పట్టించుకోని అధికారులు



నూతనకల్‌లో తుప్పుపట్టిన ట్రై సైకిళ్లు

నూతనకల్ : గ్రామాల్లో చెత్త సేకరణ కోసం ప్రభుత్వం గ్రామపంచాయతీలకు అందించిన రిక్షాలు, ట్రైసైకిళ్లు వినియోగంలో లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం ఏ గ్రామపంచాయతీలో చూసినా రిక్షాలు తుప్పుపట్టి కనిపిస్తున్నాయి. గతంలో గ్రామాల్లో చెత్తసేకరించేందుకు ట్రై సైకిళ్లు ఎంతగానో ఉపయోగపడ్డాయి. కానీ ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ తప్పనిసరిగా ఉండాలనే నిబంధన తీసుకురావడంతో గ్రామాలకు ట్రాక్టర్లు కొనుగోలు చేశారు. అప్పటి నుంచి చెత్త సేకరణకు కూడా ట్రాక్టర్లనే వినియోగిస్తుండడంతో ట్రై సైకిళ్లను పూర్తిగా వదిలేశారు. గతంలో వీధుల వెంట ఉన్న చెత్తను, శుభ, అశుభ కార్యక్రమాల్లో పేరుకుపోయిన చెత్తను ట్రై సైకిళ్ల ద్వారా తీసుకెళ్లి డంపింగ్ యార్డుల్లో వేసే వారు. కానీ ప్రస్తుతం ట్రై సైకిళ్లను అసలే వినియోగించడంలేదు. దీంతో అవి తుప్పుపట్టి పలు గ్రామాల్లో చెత్తాచెదారాల మధ్య, ముళ్ల పొదల్లో దర్శనమిస్తున్నాయి.

బాగు చేయరు.. వేలం వేయరు..

మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామాల్లో కలిపి 37 ట్రై సైకిళ్లు ఉన్నాయి. ఒక్కో ట్రై సైకిల్‌కు సుమారు రూ. 15వేలు వెచ్చించి ప్రభుత్వం కొనుగోలు చేసింది. కాగా ప్రస్తుతం మండలంలో ట్రై సైకిల్ ఒక్కటి కూడా వినియోగంలో లేదు. ట్రై సైకిళ్లను గ్రామ పంచాయతీల్లో భద్రపర్చడానికి సరైన వసతులు లేకపోవడంతో ఖాళీ ప్రదేశాల్లోనే వాటిని వదిలేశారు. దీంతో అవి చెత్త, చెదారాల మధ్యన తుక్కుపట్టి దర్శనమిస్తున్నాయి. వాటిని మరమ్మతులు చేయడం లేదా అమ్మి వచ్చిన ఆదాయాన్ని గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమచేస్తే అభివృద్ధి పనులకు ఉపయోగపడే అవకాశం ఉంది.

ట్రాక్టర్ల ద్వారానే చెత్త సేకరణ



ప్రస్తుతం అన్ని గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారానే చెత్త సేకరణ చేపట్టడంతో ట్రై సైకిళ్లు నిరుపయోగంగా మారిపోయాయి. ట్రై సైకిళ్లను మరమ్మతు చేయాలన్న, అమ్మివేయాలన్నా ఉన్నతాధికారుల ఆదేశాలు రావాలి. ఉన్నతాధికారుల సలహా మేరకు పని చేస్తాం.

– ఇందిర, ఎంపీడీఓ

ట్రై సైకిళ్లను వినియోగించడం లేదు



గ్రామంలో చెత్త సేకరణకు గతంలో ప్రభుత్వం అందించిన ట్రై సైకిళ్లను వినియోగించడం లేదు. చెత్త సేకరణను ట్రాక్టర్ల ద్వారానే చేపడుతున్నాం. అధికారుల సూచనల మేరకు ట్రాక్టర్‌ను వినియోగిస్తున్నాం.

– కొంపెల్లి రాంరెడ్డి, సర్పంచ్, చిల్పకుంట్ల

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

మద్దిరాల : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం 36మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసి మాట్లాడారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు రూ.1,00116లను అందజేస్తున్నట్లు తెలిపారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ రూ.3లక్షలు అందజేస్తున్నారని అన్నారు. నియోజకవర్గానికి మొదటి విడతగా 3వేల ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. రెండో విడతలో కూడా ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లాని శ్రీనివాస్‌రావు మాతృమూర్తి నల్లాని సరస్వతి ఇటీవల మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

యాదవుల ఆర్థిక అభివృద్ధికే..

యాదవులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రెండో విడత గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ముకుందాపురం గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన 21 గొర్రెల యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్నగౌడ్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, కోడి శ్రీనివాస్, మల్లు కళింగారెడ్డి, ముప్పిడి నర్సయ్య, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, పశువైద్యాధికారి అసిఫా, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



తుంగతుర్తిలో గృహలక్ష్మి దరఖాస్తులను స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్

తుంగతుర్తి : ఈ నెల 12లోపు లబ్ధిదారులు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి మాట్లాడారు. మహిళల పేరుతో సొంత స్థలం ఉండి, ఇళ్లులేని నిరుపేదలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారు ఈ నెల 12లోపు దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

గృహలక్ష్మి పథకానికి 12లోగా దరఖాస్తు చేసుకోవాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి లబ్ధిదారులు ఈ నెల 12లోగా దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సొంత స్థలం ఉండి, ఇళ్లులేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారు ఈ నెల 12లోపు దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

గృహలక్ష్మి పథకానికి 169 దరఖాస్తులు

నూతనకల్ : గృహలక్ష్మి పథకానికి లబ్ధిదారులు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో భారీగా దరఖాస్తులు చేశారు. లబ్ధిదారులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం మీ సేవా కేంద్రాల వద్ద బారులుదీరారు. 169మంది లబ్ధిదారులు కార్యాలయంలో దరఖాస్తులు అందజేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.

గృహలక్ష్మి పథకాన్ని పేదలందరికీ అమలు చేయాలి

తిరుమలగిరి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మి పథకాన్ని పేదలందరికీ అమలు చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గృహలక్ష్మి పథకం కోసం ప్రభుత్వం అప్లికేషన్ గడువు పెంచాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే రూ.3 లక్షలతో ఇల్లు నిర్మించడం సాధ్యం కాదని, ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని అన్నారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట బందెల అబ్రహం, కడారి లింగయ్య, యాకయ్య, చారి, తదితరులు ఉన్నారు.

గృహలక్ష్మి పథకం గడువు పెంచాలి

ఆత్మకూర్ (ఎస్) : గృహ లక్ష్మి పథంకం గడువును పెంచాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు పోరెండ్ల దశరథ అన్నారు. బుధవారం ఆత్మకూర్ (ఎస్) గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు అందించేందుకు ప్రభుత్వం మూడు రోజుల గడువు మాత్రమే ఇవ్వడం సరైంది కాదన్నారు. పేదలను ఆశల పల్లకిలోకి నెట్టి రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందాలని సీఎం కేసీఆర్ చూస్తున్నారని తెలిపారు. మహిళల పేరున ఇంటి స్థలాలు లేవని, పూరిగుడిసెల్లో ఉండే వారికి నంబర్లు సైతం లేవన్నారు. ఈ విషయాలన్నీ తెలిసి కూడా ప్రభుత్వం వీటన్నింటిని జతపర్చి దరఖాస్తులు అందించాలనడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఈ సమావేశంలో నాయకులు కంచనపల్లి సైదులు, సామా నర్సిరెడ్డి, నల్లగొండ నాగయ్య, ఎస్‌కే సయ్యద్, బొల్లె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సూర్యాపేటలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రేషన్ డీలర్లు



తిరుమలగిరిలో..

సూర్యాపేట : రేషన్ డీలర్ల కమీషన్ పెంపు, రూ.5లక్షల ఇన్సూరెన్స్, కరోనా సమయంలో మృతిచెందిన డీలర్ల స్థానంలో కారుణ్య నియామకాలకు అవకాశం కల్పించడాన్ని హర్షిస్తూ సూర్యాపేటలో రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి నాగరాజు, మొహీనుద్దీన్, నాగయ్య, వీరేందర్, కృష్ణ, ఖాజా, అన్నెపర్తి పద్మ, శైలజ, ముంతాజ్, సుజాత, గాలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : రేషన్ డీలర్లకు కమీషన్ పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించిన సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి బుధవారం రేషన్ డీలర్లు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, లక్ష్మయ్య, రాములు, శ్రీనివాస్, సత్తయ్య, పద్మ, మంజుల, శోభారాణి పాల్గొన్నారు.

అర్వపల్లి : రేషన్ డీలర్లకు కమీషన్ల పెంపు, ఇతర సమస్యలను పరిష్కరించడాన్ని హర్షిస్తూ మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అర్వపల్లిలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండ అరుణభద్రారెడ్డి, మామిడి శ్రీనివాస్, తన్నీరు జనార్దన్, బందెల భరత్‌కుమార్, కుంభం మల్లయ్య, ఏలె ఉమాదేవి, చెరుకు శ్రీలత, చెంచల నిర్మల, మందుల అంజమ్మ, సీహెచ్. అశోక్, పి. పరమేష్, జి.వెంకటేశ్వర్లు, ఎం. రవీందర్, చంద్రకళ, ఎస్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్దిరాల : రేషన్ డీలర్లకు కమీషన్ పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గూడ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్నగౌడ్, సూరినేని నర్సింహారావు, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, డీలర్లు తీగల వెంకన్న, తాళ్లపెల్లి మల్లేష్, ఆయా గ్రామాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో..



మద్దిరాలలో..

ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా మేడి కృష్ణ



మేడి కృష్ణ

ఆత్మకూర్ (ఎస్) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మేడి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల పరిధిలోని ఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఇన్‌చార్జ్ తురుగంటి అంజయ్యమాదిగ, కోఇన్‌చార్జ్ ములకలపల్లి రవి మాదిగలు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పనిచేస్తోందన్నారు. అలాగే మండల అధికార ప్రతినిధిగా మిరియాల చిన్ని, ప్రధాన కార్యదర్శులుగా తిప్పర్తి గంగరాజుమాదిగ, పోకల మధుసూదన్ మాదిగ, ఉపాధ్యక్షులుగా పల్లెల నాగయ్య, బొడ్డు లింగయ్య, వి.నవీన్ మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లెల రాములు మాదిగ, దామోదర్ మాదిగ, ఇరుగు మధు, పిడమర్తి ప్రసాద్ మాదిగ, యాతాకుల వెంకన్న మాదిగ పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సర్దుబాటు

అర్వపల్లి : రెవెన్యూశాఖలో పనిచేసే జాజిరెడ్డిగూడెం మండలంలోని వీఆర్‌ఏల సర్దుబాటు ప్రక్రియ బుధవారం పూర్తయింది. మండలంలోని నలుగురు వీఆర్‌ఏలు నర్సింగ విజయ్, కవిత, వీరయ్య, శోభలను మున్సిపల్ శాఖకు కేటాయించగా మిగిలిన 15 మంది వీఆర్‌ఏలను రెవెన్యూశాఖకు కేటాయించారు. అయితే వీరిని ఎక్కడికి కేటాయించేది గురువారం తెలియనుంది.

తిరుమలగిరిలో బోనమెత్తిన ట్రాన్స్‌జెండర్లు

తిరుమలగిరి : తిరుమలగిరిలో ముత్యాలమ్మ తల్లికి ట్రాన్స్‌జెండర్లు బుధవారం బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు స్థానిక తెలంగాణ చౌరాస్తా నుంచి బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి కూడా ట్రాన్స్‌జెండర్లు తరలివచ్చారు. వేడుకల్లో ట్రాన్స్‌జెండర్లు రంజితమ్మ, స్నేహ, రాధ, రమ, వర్ష, శృతి, కృప, పావని, రోషిని తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో వెళ్తున్న ట్రాన్స్‌జెండర్లు

స్వాతంత్య్ర సమరయోధులకు సన్మానం



ఫణిగిరిలో స్వాతంత్య్ర సమరయోధురాలును సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

తిరుమలగిరి : మండల పరిధిలోని తిరుమలగిరి, తొండ గ్రామాల్లో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడెం రామచంద్రయ్య, బంగార్రాజు, హనుమంతు యాదవ్, వై.ధీన్‌దయాళ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సుభాష్‌రెడ్డి, బాలకృష్ణ, సోమయ్య, మల్లేష్, శంభులింగం, చంద్రయ్య, నరేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య సమరయోధులను, వీర మరణం పొందిన జవాన్‌ల కుటుంబాలను బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సిమీ ఉగ్రవాదుల చేతిలో వీర మరణం పొందిన మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి మహేష్ తండ్రి కుమ్మరి రామచంద్రును సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు, మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, నారాయణదాసు నాగరాజు, శ్రీహరి, బద్రి పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు విశాఖ వెంకటమ్మను బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మొక్కపురి చిరంజీవి, ఆలకుంట్ల బాలకృష్ణ, దీన్‌దయాల్, నాగు వెంకన్న, సుభాష్‌రెడ్డి, మూల వెంకన్న, కూర శంకర్, అరగంటి వెంకటయ్య, వేల్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..



తుంగతుర్తి : వెలుగుపల్లిలో..

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

అర్వపల్లి : విద్యార్థులు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల కమ్యూనిటీ హెల్త్ అధికారి ఎల్. చరణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం స్నేహలత, వైద్యసిబ్బంది జి.వాణి, దుర్గమ్మ, కుంభం వీరయ్య, ఆశా కార్యకర్తలు సైదమ్మ, స్వరూప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

తిరుమలగిరి : ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీని, ధర్నాను.. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా సభను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘం నేతలు కోరారు. బుధవారం తిరుమలగిరిలో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. సోమయ్య, ఆనంద్ భాస్కర్, సీహెచ్.సోమయ్య, వీఎల్ఎన్.చారి, వీరూనాయక్, యాదయ్య, ఖాదర్ పాషా, ఉపేందర్, ఎల్లయ్య, అంజయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ యూత్ డిక్లరేషన్ తీసుకెళ్లాలి



యూత్ డిక్లరేషన్‌ను వివరిస్తున్న రమేష్‌రెడ్డి

భానుపురి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే యూత్ డిక్లరేషన్‌ను ప్రతి గడపకూ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని 43వ వార్డులో స్థానిక కౌన్సిలర్ నామా అరుణప్రవీణ్ ఆధ్వర్యంలో గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రి జగదీశ్‌రెడ్డి నిర్లక్ష్యం మూలంగా 43వ వార్డు మురికి కూపంగా మారిందన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలకు కనీసం రేషన్‌కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించారని, తిరిగి అవే హామీలు ఇస్తూ ప్రజలను మరోసారి మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధరావత్ వెంకన్న, ఎండీ.షఫీఉల్లా, గట్టు శ్రీనివాస్, వెలుగు వెంకన్న, గంగాభవాని, ఫరూక్, స్వామినాయుడు, పెద్దిరెడ్డి రాజా, గోదల రంగారెడ్డి, శనగాని రాంబాబుగౌడ్, నేరెళ్ల మధు, వల్దాసు దేవేందర్, పాలగాని కృష్ణ, బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

13న ఊర ముత్యాలమ్మ బోనాల పండుగ



అలయాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

భానుపురి : ఈనెల 13న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే శ్రీఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని పట్టణ ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ అన్నారు. బుధవారం దేవాలయంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ, పోలీస్ శాఖ సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజుల రెడ్డి, పట్టణ సీఐ రాజశేఖర్, ఎస్ఐ మహేంద్రనాథ్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు సారగండ్ల రాములు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, కౌన్సిలర్ ఆకుల కవితలవకుశ, సారగండ్ల శ్రీనివాస్, కోటేష్, కోలా నాగరాజు, గుంటి సైదులు, వెంకులు, వెంకటేశం, అర్వపల్లి లింగయ్య, కోల లక్ష్మయ్య, ఇండ్ల వెంకటలక్ష్మి, ఎస్.వెంకన్న, మొర జానకిరాములు, ఎస్.రంగయ్య, బసవయ్య, బైరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంల నిరసన, సీఎంకు పోస్టుకార్డులు

అర్వపల్లి : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండంలోని రెండో ఏఎన్‌ఎంలు బుధవారం అర్వపల్లి పీహెచ్‌సీ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం తమ డిమాండ్లతో కూడిన పోస్టు కార్డులను సీఎం కేసీఆర్‌కు పంపారు. ఈ కార్యక్రమంలో రెండో ఏఎన్‌ఎంలు విజయశాంతి, నాగరాణి, శకుంతల, ఊర్మిళ, గిరిజ, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

సూర్యాపేట : డీఎస్సీ ద్వారా వచ్చిన ఈసీ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వైద్యశాఖ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్ష బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు మారోజు విజయలక్ష్మి, మంజుల, వజీరాభాను, నాగలక్ష్మి, జయశ్రీ, ఉమామహేశ్వరి, విజయకుమారి, శ్రీలత, నస్రీన్, గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి పీహెచ్‌సీ ఎదుట మాట్లాడుతున్న రెండో ఏఎన్‌ఎంలు

సివిల్ సర్వీసెస్ సెలక్షన్స్ ట్రయల్స్‌కు పోటీలు

సూర్యాపేటటౌన్ : ఆలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ సెలక్షన్ ట్రయల్స్‌కు ఈ నెల 18 నుంచి హైదరాబాద్‌లో పోటీలు జరగనున్నట్లు జిల్లా క్రీడల, యువజనశాఖ అధికారి బి.వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొనాలనుకునే జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు తమ సర్వీస్ సర్టిఫికెట్, ఐడెంటిటీ కార్డు జిరాక్స్‌తో ఈ నెల 11న ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లో తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9100949979ను సంప్రదించాలని కోరారు.

దరఖాస్తుల స్వీకరణ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గంటల ప్రాతిపదికన (హెచ్‌బీటీ) బోధించుటకు పీజీటీ గణితం, పీజీటీ హిందీ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రమీల బుధవారం తెలిపారు. పీజీటీ గణితంకు ఎమ్మెస్సీ బీఈడీ, టెట్ అర్హత సాధించి ఉండాలని, హిందీ బోధించుటకు టీజీటీ హిందీ పండిట్ ట్రైనింగ్, టెట్ అర్హత సాధించి ఉండాలని అన్నారు. అభ్యర్థులు ఈ నెల 11న ఉదయం పాఠశాలలో ఒరిజనల్ సర్టిఫికెట్స్, జిరాక్స్‌తో సంప్రదించాలని తెలిపారు. అదేరోజు ఇంటర్వ్యూ, డెమో ఉంటుందని అన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు సుధాబ్యాంక్ వార్షిక సమావేశం

భానుపురి : సుధా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 24వ వార్షిక మహాసభను ఈ నెల 10న ఉదయం 11గంటలకు పట్టణంలోని త్రివేణి ఏసీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు బ్యాంక్ చైర్మన్ పెద్దిరెడ్డి గణేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

11న రాష్ట్ర సదస్సు

ఆత్మకూర్ (ఎస్) : రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న హైదరాబాద్‌లో కిసాన్ సంయుక్త మోర్చా (ఎస్‌కేఎమ్) పిలుపు మేరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 20 రైతు, రైతు- కూలీ సంఘాలు ఈ సదస్సులో పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు పోరెండ్ల దశరథ, దేగల వెంకటకృష్ణ, జిలేరు, మైబెల్లి పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 13 మందికి జరిమానా

నాగారం : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 13 మందిని బుధవారం తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టులో హాజరుపర్చగా వారికి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శాలిని శిక్ష విధించినట్లు ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన 13 మందిలో 12 మందికి రూ.2వేలు జరిమానా, ఒకరికి రూ.2వేలు జరిమానాతో పాటు ఒకరోజు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

తుంగతుర్తి : గ్రామాల్లో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారికి విద్యుత్ విజిలెన్స్ అధికారులు బుధవారం జరిమానాలు విధించారు. ఏఈఈ శ్రీనివాస్ తెలిపిన ప్రకారం.. మండలంలో 60 మందికి గానూ సుమారు రూ.3లక్షల జరిమానా విధించారు.

ధర్నాను విజయవంతం చేయాలి

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న జిల్లా స్థాయి ధర్నాను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి యామా రమేశ్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీపీయూఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగంపల్లి హరి ప్రసాద్, జిల్లా కోశాధికారి అమరవాది బ్రహ్మాచారి, రనబోతు పరంజ్యోతి, బైరు తిరుమలేష్, బొలిశెట్టి శ్రీనివాస్, నేరెళ్ల దేవరాజ్, పోతుగంటి శ్రీనివాస రావు పాల్గొన్నారు.